# నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT

## మంచిర్యాల
## కుమ్రం భీం ఆసిఫాబాద్

సోమవారం 20 నవంబర్ 2023 | MONDAY, NOVEMBER 20, 2023
MANCHERIAL KUMURAM BHEEM ASIFABAD
పేజీలు PAGES : 12


**కాంగ్రెసోళ్లు కర్షకులపై కుట్రలు** చేస్తూనే ఉన్నరు. మరో పిడుగు వేయడానికి మన ముందుకొస్తున్నరు. రైతన్నలపై ఆర్థిక భారం మోపడానికి రెడీ అవుతున్నరు. టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డేమో వ్యవసాయానికి మూడు గంటల కరెంటే సాలంటడు. మరో కాంగ్రెస్ నాయకుడేమో బాయిలకాడ 3, 5 హెచ్‌పీకి బదులు 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకోవాలని అంటున్నడు. హస్తం పార్టీలో ఎవరికీ తోచిన విధంగా వారు మాట్లాడుతున్నరు. అసలు వీరిలో ఎవరైనా ఎవుసం చేసినోడు ఉంటే అవగాహన ఉండేది. అందరూ అవగాహన రాహిత్యంతో ఇష్టం వచ్చినట్లు మైకుల ముందు మొత్తుకుంటున్నరు. అని రైతన్నలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నరు. టెన్ హెచ్‌పీ మోటర్లు పెడితే రెండు పంటలకు వచ్చే నీరు ఒక్క పంటకే సరిపోతుందని, రెండో పంటకు నీరెక్కడి నుంచి తెస్తారని ప్రశ్నిస్తున్నరు. భూగర్భ జలాలు ఎండిపోతే తాగు, సాగు నీరుకు కష్టమవుతోందని మండిపడుతున్నరు. ఇగ, కాంగ్రెస్ పాలనొస్తే మళ్లీ బొంబాయి, సూరత్, గల్ఫ్ బాట పట్టాల్సి వస్తోందని ఆవేదన చెందుతున్నరు. 10 హెచ్‌పీ మోటర్లు వద్దే వద్దు.. తెలంగాణ సర్కారు ఇస్తున్న 24 గంటల కరెంటే ముద్దని తెగేసి చెప్తున్నరు. రైతులతోపాటు మోటర్ మెకానిక్‌లు, విద్యుత్ అధికారులు, భూగర్భ జలాల నిపుణులు 10 హెచ్‌పీ మోటర్లను వ్యతిరేకిస్తున్నరు.

- మంచిర్యాల, నవంబర్ 19(నమస్తే తెలంగాణ ప్రతినిధి)



## మూడు గంటల కరెంట్‌తో దొయ్యకూడ తడ్వది

దహెగాం, నవంబర్ 19 : కాంగ్రెసోళ్లు చెప్పినట్లు మూడు గంటల కరెంటిస్తే ఒక్క దొయ్యకూడా తడ్వది. 10 హెచ్‌పీ మోటర్లు పెట్టి 3 గంటల కరెంటిస్తే.. బావుల్లో ఉన్న నీళ్లన్నీ అయిపోతయ్. మోటర్ కొనడానికి డబుల్ ఖర్చులైతయ్. ప్రతి మడికి పైపులు వేయాల్సి వస్తది. కరెంట్ ట్రిప్ అయితది. లోడ్ పడి మోటర్లతో పాటు ట్రాన్స్‌ఫార్మర్లు కూడా కాలిపోతయ్. పంటలు ఎండిపోతయి. మళ్లా పాతకథే అయితది. రైతులంతా అప్పుల పాలవుడే తప్ప మరేం ఉండదు. ఇప్పుడు బీఆర్ఎస్ సర్కారోళ్లు ఇచ్చే కరెంట్‌తో రంది లేకుంట ఎవుసం చేస్కుంటున్నం. కాంగ్రెసోళ్లను నమ్ముకుంటే మళ్లా దు:ఖమే..

- కారు అంజన్న, గిరివెల్లి

.. వివరాలు 2లో




# రైతు నెత్తిన 10 హెచ్‌పీ పిడుగు

**పెద్ద మోటర్లు పెట్టి ఆర్థిక భారం మోపేందుకు కాంగ్రెస్ కుట్ర**

## టెన్ హెచ్‌పీ మోటర్లతో న(క)ష్టాలు..

కాంగ్రెస్.. వ్యవసాయానికి మూడు గంటలే కరెంటి స్తామంటోంది. ఆ విద్యుత్‌కు 10 హెచ్‌పీ మోటరు వాడాలని చెబుతోంది. ఈ మోటరు కొనాలంటే ప్రతి రైతు రూ.50 వేలు వెచ్చించాలి. దీనికి అధిక కరెంటు అవసరం. లోడ్ అధికమై పంపిణీకి ఇబ్బంది అవుతది. ఫలితంగా పంటలు ఎండిపోతయి. క్రమంగా భూముల ధరలు తగ్గుతయి. లక్షలు పలికే భూములను అడ్డికి పావుసేరు అమ్ముకోవాల్సి వస్తోంది. అనంతరం రైతులు కూలీలుగా మారుతరు.

- మూడు గంటలు వద్దు.. 24 గంటల ఉచిత కరెంటే ముద్దంటున్న రైతులు
- ఎద్దు, ఎవుసం తెలువనోళ్లు ఆగం చేయాలని చూస్తున్నరని ఆగ్రహం
- భూగర్భ జలాలు అడుగంటి.. భూమి తడవడం కష్టమవుతోందని ఆవేదన


మంచిర్యాలటౌన్ : గౌతమీనగర్‌లో ప్రచారం చేస్తున్న దివాకర్‌రావు


ఆసిఫాబాద్ టౌన్ : బీఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలుపుతూ అంగీకార పత్రాన్ని కోవ లక్ష్మికి అందజేస్తున్న నాయక్‌పోడ్ సంఘం నాయకులు

# వాడవాడలా బీఆర్ఎస్ జెండలే..

..12లో

- ఎటు చూసినా గులాబీమయం
- విస్తృతంగా పర్యటిస్తున్న అభ్యర్థులు, కుటుంబ సభ్యులు
- కారు గుర్తుకు ఓటేయాలని విజ్ఞప్తి
- చేరికలతో పెరుగుతున్న మద్దతు

**ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాల్లో** బీఆర్ఎస్ ప్రచారం అలుపెరగ కుండా సాగుతున్నది. అభ్యర్థులు కోవ లక్ష్మి, నడిపెల్లి దివాకర్‌రావు, బాల్క సుమన్‌తో పాటు శ్రేణులు.. కుటుంబ సభ్యులు జెండాలు చేతబూని విస్తృతంగా పర్యటిస్తుండగా, వాడలన్నీ గులాబీమయమవు తున్నాయి. ఇంటింటికీ వెళ్లి అభివృద్ధితో పాటు మ్యానిఫెస్టో గురించి వివరిస్తూ ఓట్లు అభ్యర్థిస్తుండగా, అనూహ్య స్పందన వస్తున్నది. మరోసారి సంక్షేమ సర్కారుకే జై కొడుతామంటూ స్పష్టం చేస్తున్నారు. ఇక ఆయా పార్టీల నుంచి వలసలు కొనసాగు తుండగా, రోజు రోజుకూ కారుకు మద్దతు పెరుగుతున్నది.


భీమారం : కొత్తపల్లిలో విప్ సుమన్‌కు స్వాగతం పలుకుతున్న మహిళలు, బీఆర్ఎస్ నాయకులు